News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :342 | ఖమ్మం | శనివారం జనవరి 25, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## హైదరాబాద్ అభివృద్ధికి రూ.55 వేల కోట్లు ఇవ్వండి

- మెట్రో నిర్మాణానికి రూ.24 వేల కోట్లు అవసరం
- మూసీ అభివృద్ధికి చేయూత అందించాలి
- కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి




రాష్ట్రంలో పురపాలక సంస్థల అభివృద్ధికి కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర విద్యుత్తు, గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో చేపట్టబోయే అభివృద్ధి పనులకు రూ.55,652 కోట్లు ఆర్థిక సాయం చేయాలన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో పీఎంఏవై(యు), పట్టణాభివృద్ధి, విద్యుత్తు శాఖలపై సంబంధిత ఉన్నతాధికారులతో కేంద్ర మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 65 శాతం పట్టణ ప్రాంతమేనన్నారు. తెలంగాణను రూ.లక్ష కోట్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో కనెక్టివిటీ, ఈస్ట్ వెస్ట్ కారిడార్, రీజినల్ రింగ్‌రోడ్, గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సరస్సుల పునరుజ్జీవం, నీటిఎద్దడి నివారణ, భూభారతి చట్టం, మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ప్లాన్-2050, బిల్డ్‌నౌ, టౌన్‌షిప్ గ్రోత్ సెంటర్లు, ఫ్యూచర్‌సిటీ తదితర ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రికి వివరించారు.

వివరాలు 2లో..




# మేమంతా ఒక్కటే

## నాకు మంత్రి పొన్నంతో విభేదాల్లేవ్

### ఎమ్మెల్యే గంగులతోనూ సఖ్యతగానే ఉన్నా

**పొన్నం, గంగుల మధ్య కొంత గ్యాప్ ఉంది**

ఈ వేదికతో అది కూడా వెళ్లి పోతుంది
అభివృద్ధి కోసం అందరం కలిసి పోదాం
త్వరలోనే కరీంనగర్ కు ఈఎస్ఐ ఆస్పత్రి తెస్తా
ప్రసాద్ స్కీంలో రాజన్న ఆలయాన్ని చేరుస్తాం
రామాయణ సర్క్యూట్ లో ఇల్లందకుంట, కొండగట్టు
సిరిసిల్ల, వంగరలో నవోదయ స్కూళ్లు ఏర్పాటు చేస్తం
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

వివరాలు 2లో..

మంత్రి పొన్నం ప్రభాకర్ తో ఎలాంటి విబేధాలు లేవని.. మేం అంతా ఒక్కటే అని.. కరీంనగర్ అభివృద్ధికి ఇద్దరం కలిసి పని చేస్తాం అంటున్నారు కేంద్ర మంత్రి బండి సంజయ్. జెండాలు, ఎజెండాలు పక్కనపెట్టి.. రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పని చేస్తాం అన్నారు బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్. మంత్రి పొన్నం ప్రభాకర్, గంగుల కమలాకర్ మధ్య గ్యాప్ ఉందని.. నాకు పొన్నం మధ్య మాత్రం ఎలాంటి విబేధాలు లేవంటూ బహిరంగ వేదికపై నుంచే సంచలన కామెంట్స్ చేశారు బండి సంజయ్.

## పులివెందులకు ఉపఎన్నికలు ఖాయం



వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి రాజీనామా ఏపీ రాజకీయాల్లో పెనుసంచలనంగా మారింది. శనివారం ( జనవరి 25, 2025 ) రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ప్రకటించిన ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటానంటూ ట్వీట్ చేయటం వైసీపీలో ప్రకంపనలు సృష్టించింది. 2019 ఎన్నికల్లో వైసీపీ గెలుపులో కీలకంగా వ్యవహరించిన

వివరాలు 2లో..

## సీఎం రేవంత్ కు ఘన స్వాగతం

హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్.. ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. దుబాయ్ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. విమానాశ్రయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికాయి.

వివరాలు 2లో..

## బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వొద్దు

- తెలంగాణలో బెనిఫిట్ షోలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం ప్రభుత్వం నడుచుకోవాలన్న హైకోర్టు
- అర్ధరాత్రి 1.30 గంటల నుంచి ఉదయం 8.40 వరకు షోలకు అనుమతి ఇవ్వవద్దని సూచన
- తదుపరి విచారణ వచ్చే నెల 21కి వాయిదా వేసిన హైకోర్టు




హైదరాబాద్: అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ప్రీమియర్ షో సంద్భరంగా జరిగిన పరిణామాలతో ఇకపై రాష్ట్రంలో బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపుకు అనుమతి ఇవ్వమని తెలంగాణ ప్రభుత్వం చెప్పిన విషయం తెలిసిందే. కానీ రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ మూవీ టికెట్ రేట్ల పెంపుకు తెలంగాణ ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. దీనిని సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది.

వివరాలు 2లో..

## గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సాయం చేయొద్దు

- ఈ ప్రాజెక్టుతో తెలంగాణ హక్కులపై ప్రతికూల ప్రభావం
- దీనిపై ఏపీ ముందుకెళ్లకుండా ఆపండి
- కేంద్ర మంత్రులకు ఉత్తమ్ లేఖ



గోదావరి-బనకచర్ల ద్వారా వరద జలాలను మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ చేపట్టిన పథకం గోదావరి జల వివాద ట్రైబ్యునల్ అవార్డుకు, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి వ్యతిరేకమని

వివరాలు 2లో..

## రాజకీయాలకు గుడ్ బై...

### విజయసాయిరెడ్డి సంచలన ప్రకటన

- ఇక నా భవిష్యత్తు వ్యవసాయం: విజయసాయిరెడ్డి
- విజయసాయి సంచలన ట్వీట్
- పాలిటిక్స్ నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటన
- తాను ఏ పార్టీలోకి వెళ్లబోవడంలేదని స్పష్టీకరణ

వివరాలు 2లో..



## ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనున్న రిలయన్స్



- గుజరాత్ లోని జామ్ నగర్ లో డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనున్న రిలయన్స్
- మూడు గిగావాట్స్ సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటయ్యే అవకాశం
- దేశంలో ప్రతి ఒక్కరికీ ఏఐని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్న ముఖేశ్

వివరాలు 2లో..

## ఎవరిని వదలొద్దు..

### కిడ్నీ రాకెట్ కేసు సీఐడీకి అప్పగించిన ప్రభుత్వం

- అలకనంద 'కిడ్నీ రాకెట్' ఘటన... మంత్రి దామోదర కీలక నిర్ణయం
- ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని మంత్రి ఆదేశాలు
- దోషులకు చట్టప్రకారం శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్న మంత్రి
- ఈ రాకెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరినీ పట్టుకోవాలన్న మంత్రి

వివరాలు 2లో..



## విషప్రచారాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

- వైసీపీ కార్యాలయంలో మీడియా కమ్యూనికేషన్స్ వర్క్ షాప్
- కార్యక్రమాన్ని ప్రారంభించిన సజ్జల
- టీడీపీకి మీడియాలో ఓ వర్గం అండ ఉందని వ్యాఖ్యలు
- దుష్ప్రచారాన్ని దీటుగా తిప్పికొట్టాలని వైసీపీ శ్రేణులకు పిలుపు

వివరాలు 2లో..





## ఇక ఢిల్లీలో వైసీపీ పనైపోయింది

### విజయసాయి ప్రకటనపై రఘురామ స్పందన

- రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు విజయసాయి ప్రకటన
- ఈ నిర్ణయం బాధాకరమన్న రఘురామ
- తనకు తెలిసి విజయసాయి నెమ్మదస్తుడు అని వెల్లడి

వివరాలు 2లో..

# మంత్రి పొన్నంతో విబేధాలు లేవు.. అభివృద్ధికి కలిసి పని చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

2025, జనవరి 24వ తేదీ కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డులో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం బహిరంగ సభ వేదిక దగ్గరకు చేరుకున్న కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్. ఈ వేదికపై నుంచే కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేయటం ఆసక్తిగా మారింది. మేమంతా ఇంత మంచిగా కలిసి ఉండటం చూసి మంత్రి పొంగులేటి శ్రీనివాసులరెడ్డి కూడా ఆశ్చర్యపోతున్నారని.. మా ఖమ్మంలో ఎప్పుడూ కొట్లాటలే.. ఇలా ఎప్పుడు ఉంటుందా అని పొంగులేటి అనుకుంటున్నారంటూ.. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వేదికపై, సభలో నవ్వులు పూయించాయి.
ఈ వేదిక నుంచే మంత్రి పొన్నం, గంగుల కమలాకర్ మధ్య ఉన్న గ్యాప్ కూడా పోతుందని.. కరీంనగర్ అభివృద్ధి విషయంలో రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసి పని చేస్తాం అన్నారు బండి సంజయ్. గడిచిన పదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం 12 లక్షల కోట్లు ఇచ్చిందని.. ఎన్ని నిధులు కావాలన్నా విషయానికి కేంద్రం సిద్ధంగా ఉందని.. ఆ నిధులతో అభివృద్ధి చేసుకుందాం అని పిలుపునిచ్చారు బండి సంజయ్.

# హైదరాబాద్ అభివృద్ధికి రూ.55 వేల కోట్లు ఇవ్వండి

### 20 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

దేశ పట్టణ జనాభాలో 8 శాతం తెలంగాణలో ఉన్నారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన(అర్బన్) 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్ర సమాచారం, ప్రణాళికతో సిద్ధంగా ఉన్నందున 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని సీఎం కోరారు. దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టివిటీ తక్కువగా ఉందని, అందుకే మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లు గుర్తించామని, వీటిలో అయిదింటికి డీపీఆర్‌లు పూర్తయ్యాయన్నారు. వీటి నిర్మాణానికి రూ.24,269 కోట్లు అందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం కింద చేపట్టి నిధులు కేటాయించాలని రేవంత్‌రెడ్డి విన్నవించారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి చేయూత ఇవ్వాలన్నారు. ఈ నదిలోకి మురుగునీరు చేరకుండా ఇరువైపులా కలిపి రూ.110 కిలోమీటర్ల పొడవునా కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10,000 కోట్లు ఇవ్వాలని నివేదించారు. హైదరాబాద్‌తో పాటు సమీపంలోని 27 పట్టణ స్థానిక సంస్థల్లో సమగ్ర మురుగునీటి నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేశామని, ఇందుకు రూ.17,212 కోట్లు ఖర్చవుతుందని, అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా దీన్ని గుర్తించి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. వరంగల్ భూగర్భ డ్రైనేజి వ్యవస్థ కోసం రూ.4,170 కోట్లు ఆర్థిక సాయం చేయాలని, రాష్ట్రంలో అమలవుతున్న అమృత్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్, స్వచ్ఛభారత్ మిషన్ 2.0, స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్, స్మార్ట్‌సిటీ మిషన్ తదితర కేంద్ర పథకాల ప్రగతిని రేవంత్‌రెడ్డి వివరించారు. వీటికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. గిరిజన రైతులకు నిరంతరం సాగునీరు అందించేందుకు పీఎం కుసుమ్ పథకం కింద లక్ష సౌర పంపులు కేటాయించాలని, విద్యుత్తు సరఫరా బలోపేతానికి రూ.488 కోట్లు అంచనా వ్యయంతో 9 ప్రాజెక్టు నివేదికలు కేంద్రానికి సమర్పించామని, వాటిని వెంటనే మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థ పునరుద్ధరణ పథకం(రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం) కింద తెలంగాణ డిస్కంలను చేర్చాలని, రాష్ట్ర విద్యుత్తు సంస్థలకు విద్యుత్తు ఫైనాన్స్, గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్‌లు ఇచ్చిన రుణాలకు వడ్డీ రేట్లు తగ్గించాలని సీఎం విజ్ఞప్తి చేశారు.
హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి, ఎంపీ ఈటల, అధికారులు

### తెలంగాణ అభివృద్ధికి సహకారం

కేంద్రమంత్రి మనోహర్‌లాల్ మాట్లాడుతూ తమ దృష్టికి తీసుకొచ్చిన అన్ని అంశాలను పరిశీలించి తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తామన్నారు. ఇటీవల దావోస్‌లో రికార్డు స్థాయిలో పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభినందించారు. రూ.1.78 లక్షల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకోవడం మామూలు విషయం కాదన్నారు. ఎంపీ ఈటల మాట్లాడుతూ హైదరాబాద్‌లో పెరుగుతున్న జనాభా దృష్ట్యా ట్రాఫిక్ నిర్వహణ క్లిష్టతరంగా మారిందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని మేడ్చల్, శామీర్‌పేట వైపు తలపెట్టిన మెట్రో విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. హైదరాబాద్‌లో చెరువుల పునరుజ్జీవంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించిన విషయాన్ని ఖట్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అంతకు ముందు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను, హైదరాబాద్ అభివృద్ధిపై రూపొందించిన షార్ట్‌ఫిల్మ్‌ను ప్రదర్శించారు.

# ఎవరిని వదలొద్దు..

హైదరాబాద్‌లోని అలకనంద ఆసుపత్రిలో వెలుగు చూసిన 'కిడ్నీ రాకెట్' కేసును తెలంగాణ ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా పరిగణిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో విచారణ జరపాలని, ఈ రాకెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరినీ పట్టుకోవాలన్నారు. దోషులకు చట్టప్రకారం శిక్షపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరొకరు ఇలాంటి పని చేయాలంటేనే వణికిపోవాలన్నారు. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఆసుపత్రి చైర్మన్ సుమంత్, మరో వ్యక్తి గోపి సహా 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సుమంత్, గోపిని పోలీసులు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. సరూర్‌నగర్‌లోని అలకనంద ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి దందా సంచలనం సృష్టించింది. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ క్రమంలోనే అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇలాంటి వ్యవహారాలపై విచారణ కోసం కేసును సీఐడీకి అప్పగించింది.

# విషప్రచారాన్ని ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలి

వైసీపీ కేంద్ర కార్యాలయంలో కీలక సమావేశం జరిగింది. మీడియా కమ్యూనికేషన్స్ అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. వర్క్ షాప్ ను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఏ రాజకీయ పార్టీ చేయనంత గొప్పగా వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మేలు చేసిందని అన్నారు. అయితే, చేసిన మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందని స్పష్టం చేశారు. అదే సమయంలో, తాజా పరిణామాలపై నేతలు అవగాహన పెంచుకోవాలని సజ్జల సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏంచేస్తుందో గమనించాలని తెలిపారు. సమర్థ వాదనతో ప్రజల్లో సానుకూలత సంపాదించాలని, ప్రభుత్వ విష ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు కూడా పార్టీలో ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అన్నారు.
2019లో కూడా వైసీపీకి వ్యతిరేకంగా మీడియాలో ఓ వర్గం వ్యతిరేకంగా భారీ ఎత్తున దుష్ప్రచారం చేసిందని, అయినా కూడా పార్టీ అధికారంలోకి వచ్చిందని సజ్జల గుర్తుచేశారు. టీడీపీ పూర్తిగా మీడియా ప్రచారం అండతోనే నడుస్తోందని, ఆ పార్టీకి కొంత బలమైన అనుకూల మీడియా మద్దతు ఉందని పేర్కొన్నారు. దాంతో అబద్ధాలను కూడా వేగంగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ అనుకూల మీడియాలో కనిపించేదంతా నిజం కాదని మనం గ్రహించాలని, ఆ ప్రచారాన్ని దీటుగా తిప్పికొట్టాలని వైసీపీ శ్రేణులకు సజ్జల పిలుపునిచ్చారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మీడియా, సోషల్ మీడియాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలకు
ఇంకా చేరువ కావడంపై దృష్టి పెట్టాలనిసూచించారు. పార్టీలో కొత్తగా పదవులు స్వీకరించిన వారు, బాధ్యతలు చేపట్టిన వారు తమ ప్రాంతాల్లో ప్రత్యర్థి పార్టీల ముందు, వివిధ శక్తుల ముందు తమ వాదనను సమర్థంగా వినిపించాలని అన్నారు. అందుకోసం అవసరమైన ప్రోత్సాహాన్ని, సమాచారాన్ని, విధానాలను అందించేందుకు నేటి మీడియా కమ్యూనికేషన్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని సజ్జల వివరించారు.

# గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సాయం చేయొద్దు

- మొదటి పేజీ తరువాయి

తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ముందుకు వెళ్లకుండా నిరోధించాలని, టెండర్లు పిలవకుండా చర్య తీసుకోవాలని కోరింది. కేంద్ర జల సంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులు ఈ ప్రాజెక్టుకు ఆమోదం తెలపకుండా చూడాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు, జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వేర్వేరుగా లేఖలు రాశారు. ఈ నెల 22న రాసిన లేఖలను శనివారం ప్రభుత్వం విడుదల చేసింది.

### ముఖ్యాంశాలు ఇలా...

"గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నాబేసిన్‌కు మళ్లించేందుకు ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఆర్థిక సాయం కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గత ఏడాది నవంబరు 15న, డిసెంబరు 31న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి లేఖలు రాసినట్లు తెలిసింది. డిసెంబరు 29న విలేకరుల సమావేశంలో ఆయన ఈ పథకానికి సంబంధించి వివరంగా ప్రజంటేషన్ కూడా ఇచ్చారు. ఈ పథకం ద్వారా 200 టీఎంసీల నీటిని పోలవరం నుంచి మళ్లించనుంది. గుంటూరు జిల్లాలోని బొల్లపల్లి వద్ద 150 టీఎంసీల సామర్థ్యంతో నీటి నిల్వకు రిజర్వాయర్ కూడా నిర్మించనుంది. ఏపీ సీఎం రాసిన లేఖను ఆర్థిక మంత్రిత్వ శాఖ తదుపరి కార్యాచరణకు జల్‌శక్తి కార్యదర్శికి పంపినట్లు తెలిసింది. జల్‌శక్తి శాఖ... గోదావరి, కృష్ణా బోర్డులు, పోలవరం ప్రాజెక్టు అథార్టీల అభిప్రాయం కోరింది. రూ.80,112 కోట్లతో చేపట్టే ఈ పథకానికి పునర్విభజన చట్టంలోని సెక్షన్ 46(2), 46(3) ప్రకారం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కింద నిధులు కోరారు. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో కరవు ప్రాంతమైన రాయలసీమను చూపి నిధులు కోరుతున్నట్లు తెలిసింది. అయితే పునర్విభజన చట్టంలో ఏ ప్రాంతాన్నీ ప్రత్యేకంగా చూడాలని పేర్కొనలేదు.
బనకచర్ల ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ సీడబ్ల్యూసీ నుంచి ఎలాంటి సాంకేతిక అనుమతి పొందలేదు. పునర్విభజన చట్టం ప్రకారం ఇప్పటివరకు తెలంగాణ అభిప్రాయాన్ని కూడా కోరలేదు. అంతర్ రాష్ట్ర ఒప్పందాలు, గోదావరి జల వివాద ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం వివిధ సబ్ బేసిన్లలో లభ్యమయ్యే నీటి కేటాయింపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఉంది. దీని ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 1,486 టీఎంసీలలో తెలంగాణలో 968 టీఎంసీల నికర జలాల వినియోగంతో ప్రాజెక్టులున్నాయి. ఇందులో కొన్నింటికి సీడబ్ల్యూసీ ఇంకా సాంకేతికంగా ఆమోదం తెలపాల్సి ఉంది.
నికర జలాల వినియోగంతో చేపట్టిన ప్రాజెక్టులకు ఆమోదం రాకముందే మిగులు జలాలున్నాయని ఊహించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు చేపట్టడం హాస్యాస్పదం. 1,486 టీఎంసీలకు మించి ఎంత ఉన్నాయో నిర్ధారించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య పంపిణీ కూడా జరగలేదు. గోదావరిలో మిగులు జలాలు లేవు. ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రాజెక్టు గోదావరి జల వివాద ట్రైబ్యునల్ అవార్డుకు వ్యతిరేకమే కాదు, తెలంగాణ హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ ప్రాజెక్టును అనుమతిస్తే సహజ న్యాయసూత్రాలకు భిన్నంగా వ్యవహరించినట్లవుతుంది. తెలంగాణపై ప్రభావం చూపే ఈ ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ముందుకెళ్లకుండా చర్యలు తీసుకోండి. ఆర్థిక సాయం చేయడానికి వీల్లేదు" అని నిర్మలా సీతారామన్, సీఆర్ పాటిల్‌లకు రాసిన లేఖలలో ఉత్తమ్ పేర్కొన్నారు.

### డీపీఆర్ అందలేదు: గోదావరి బోర్డు

ఈనాడు, హైదరాబాద్: గోదావరి-బనకచర్ల అనుసంధానానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) తమ పరిశీలనకు రాలేదని గోదావరి నదీ యాజమాన్య బోర్డు.. కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖకు నివేదించింది. కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) నుంచి డీపీఆర్ అందాక నదీ యాజమాన్య బోర్డు చట్టం ప్రకారం తాము వ్యవహరిస్తామని తెలిపింది. ఈ మేరకు బోర్డు ఛైర్మన్ లేఖ రాసినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. ఆంధ్రప్రదేశ్ చేపట్టనున్న గోదావరి-బనకచర్ల అనుసంధానం గురించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు.. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాయగా, అక్కడి నుంచి ఆ లేఖను ఆర్థికశాఖ.. జల్‌శక్తి మంత్రిత్వశాఖకు పంపింది. ఆ లేఖను జల్‌శక్తి మంత్రిత్వశాఖ గోదావరి బోర్డుకు పంపి అభిప్రాయం కోరింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జలసంఘానికి డీపీఆర్ అందజేశాక.. పరిశీలించి మార్పులు, చేర్పులతో గోదావరి బోర్డుకు పంపుతుంది. డీపీఆర్‌పై బోర్డు చర్చించి రెండు రాష్ట్రాలు వ్యక్తంచేసిన అభిప్రాయాలతో నివేదికను సీడబ్ల్యూసీకి పంపుతుంది. తర్వాత అనుమతుల వ్యవహారం సీడబ్ల్యూసీ చేతుల్లోకి వెళ్తుంది. అయితే సీడబ్ల్యూసీ నుంచి డీపీఆర్ ఏమీ రానందున గోదావరి-బనకచర్ల అనుసంధానంపై బోర్డు ప్రమేయం.. ప్రస్తుతానికి ఏమీలేదని నివేదించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు దీనిగురించి పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ నుంచి డీపీఆర్ రప్పించాలని గోదావరి బోర్డును తెలంగాణ కోరింది. ఏపీకి గోదావరి బోర్డు లేఖ రాసి పది రోజులైనా ఇప్పటివరకు స్పందన లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# రాజకీయాలకు గుడ్ బై... విజయసాయిరెడ్డి సంచలన ప్రకటన

వైసీపీ సీనియర్ నేత, జగన్ కు అత్యంత సన్నిహితుడిగా పేరుపొందిన విజయసాయిరెడ్డి తన ట్వీట్ తో హాట్ టాపిక్ గా మారారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని ఆయన చేసిన ప్రకటన ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక... విజయసాయిరెడ్డి పార్టీ కోసం గళం విప్పిన సందర్భాలు అతి తక్కువ అని చెప్పాలి. విజయసాయి జగన్ కు దూరం జరుగుతున్నారని కొన్ని నెలలుగా ప్రచారం జరుగుతోంది. అది ఇవాళ నిజం అయింది. కాగా, రాజకీయాల నుంచి తప్పుకుంటున్న ప్రకటించిన విజయసాయి... తాను ఏ పార్టీలో చేరడం లేదని స్పష్టం చేశారు. ఇక తాను వ్యవసాయం చేసుకుంటూ బతుకుతానని వెల్లడించారు. "ఇక నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన నా రాష్ట్ర ప్రజలకు, మిత్రులకు, సహచరులకు, పార్టీ కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను" అని విజయసాయిరెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనున్న రిలయన్స్

టెక్నాలజీ రంగంలో భారత్ దూసుకుపోతోంది. ఇందు లో భాగంగా దేశీయ దిగ్గజ సంస్థలు తమ వంతుగా పలు రంగాల్లో భారీ పెట్టుబ డులు పెడుతున్నాయి. మరోవైపు, ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ను నిర్మించే దిశగా రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ అడుగులు వేస్తున్నారు. గుజరాత్ లోని జామ్ నగర్ లో ఈ భారీ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నారు. దీని కోసం అధునాతన ఏఐ చిప్ లను రిలయన్స్ కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్ మూడు గిగావాట్స్ సామర్థ్యంతో ఏర్పాటు కావచ్చని భావిస్తున్నారు. మన దేశంలో ఏఐ కంప్యూటింగ్ మౌలిక వసతులతో పాటు ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుపై గత ఏడాది అక్టోబర్ లో రిలయన్స్, ఎన్విడియా చర్చలు జరిపాయి. ఆ సందర్భంగా ముఖేశ్ అంబానీ మాట్లాడుతూ... భారత్ లో ప్రతి ఒక్కరికీ ఏఐని అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు.

# ఇక ఢిల్లీలో వైసీపీ పనైపోయింది

వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి రాజకీయ అస్త్ర సన్యాసం ప్రకటనపై ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పందించారు. రఘురామ ఓ మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ, ఒక అరగంట క్రితమే ఈ వార్త చూశానని వెల్లడించారు. నిజాయతీగా చెప్పాలంటే, ఈ వార్త వినగానే మొదట బాధపడ్డానని తెలిపారు. ఎందుకు అనేది తాను చెప్పలేనని అన్నారు. గతంలో తాము అనేక సార్లు దెబ్బలాడుకున్న సందర్భాలు ఉన్నాయని రఘురామ తెలిపారు. విజయసాయి టీటీడీ బోర్డు మెంబర్ గా ఉన్నప్పటి నుంచి పరిచయం ఉందని, ఆయన స్వభావరీత్యా చాలా నెమ్మదస్తుడు అని వివరించారు. రాజకీయాలు అన్న తర్వాత ఏదో మాట్లాడతాం కానీ, నాకు తెలిసినంతవరకు విజయసాయి చెడ్డవాడు కాదు... మరి దుష్టుడి సహవాసంలో కొన్ని తప్పులు చేయవలసి వచ్చిందేమో అని వ్యాఖ్యానించారు. "నేను కూడా ఆ పార్టీలో ఉండి బయటికొచ్చాను. కొంతమంది నాలాగా ఆర్నెల్లలోనే బయటపడగలరు... కొంతమంది అలా బయటపడలేరు. 2014-19 మధ్య పార్టీ కోసం విజయసాయి సొంతంగా ఖర్చు పెట్టారు. మద్రాస్ లో తన ఇంటిని, ఆఫీసును కూడా అమ్ముకున్నారు. అవి మనకు తెలిసినోళ్లే కొన్నారు. ఢిల్లీలో ఆయన కీ రోల్ పోషించారు. సాయిరెడ్డి ఢిల్లీలో తనదైన ముద్ర వేశారు. నా దృష్టిలో ఇక ఢిల్లీలో వైసీపీ లేనట్టే" అని రఘురామ స్పష్టం చేశారు. ఈ క్రమంలో, సదరు మీడియా చానల్ ప్రతినిధి స్పందిస్తూ... అయోధ్య రామిరెడ్డి కూడా రాజీనామా ప్రకటన చేశారని చెప్పగానే.... ఆయన కూడానా అంటూ రఘురామ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన కూడా లేరంటే... ఇక వైసీపీ పనైపోయినట్టే అని రఘురామ వ్యాఖ్యానించారు. "పార్లమెంటు సమావేశాలప్పుడు అప్పుడప్పుడు విజయసాయి, నేను ఎదురుపడితే కనీసం ఒక చిరునవ్వు ఉండేది. రాజకీయ పక్షాల పరంగా వేర్వేరు అయినప్పటికీ, మా మధ్య తీవ్రస్థాయి వైరం మాత్రం లేదు" అని రఘురామ వివరించారు.

# సీఎం రేవంత్ కు ఘన స్వాగతం

- మొదటి పేజీ తరువాయి

సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతం చేసి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చారంటూ నేతలు, కార్యకర్తలు కొనియాడారు. దావోస్‌లో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై వివిధ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. గత పర్యటనలో రూ.40,232 కోట్ల పెట్టుబడులు రాగా.. ఈసారి నాలుగు రెట్లు పెరిగాయి. తాజా పెట్టుబడులతో దాదాపుగా 50వేల ఉద్యోగాలు రానున్నాయి. మొత్తం 20 సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.

# పులివెందులకు ఉపఎన్నికలు ఖాయం

- మొదటి పేజీ తరువాయి

విజయసాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పటం వైసీపీ క్యాడర్లో స్తబ్దత క్రియేట్ చేసింది. ఈ క్రమంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సంచలన ట్వీట్ చేశారు. త్వరలో పులివెందులకు ఉపఎన్నికలు ఖాయమంటూ బీటెక్ రవి చేసిన ట్వీట్ హాట్ టాపిక్ గా మారింది. రాజకీయాలకు గుడ్ బై చెప్పిన విజయసాయి రెడ్డి అప్రూవర్ గా మారటం ఖాయమని.. జగన్ డిస్ క్వాలిఫై అవ్వడం ఖాయమని అన్నారు బీటెక్ రవి. పులివెందుల నియోజకవర్గానికి ఉపఎన్నికలు ఖాయమని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు బీటెక్ రవి. నెట్టింట వైరల్ గా మారిన బీటెక్ రవి ట్వీట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. కాగా.. రాజకీయాలకు గుడ్ బై చెప్పిన విజయసాయిరెడ్డి.. టీడీపీతో రాజకీయంగా విభేదించానని, చంద్రబాబు కుటుంబంతో వ్యక్తి గతంగా విభేదాలు లేవని అన్నారు. పవన్ కళ్యాణ్ తో చిరకాల స్నేహం ఉందని... ఇకపై తన భవిష్యత్తు వ్యవసాయమని అన్నారు విజయసాయి రెడ్డి. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన రాష్ట్ర ప్రజలకి, మిత్రులకి, సహచరులకి, పార్టీ కార్యకర్తలకి ప్రతి ఒక్కరికీ పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను" అంటూ ట్వీట్ చేశారు విజయసాయి రెడ్డి.

# బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వొద్దు

- మొదటి పేజీ తరువాయి

ఈ పిటిషన్‌పై 2025, జనవరి 24 హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా పిటిషనర్ గేమ్ చేంజర్ మూవీ టికెట్ రేట్ల పెంపు విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ప్రభుత్వ న్యాయవాది.. సినిమాకి టికెట్ల ధరలను పెంచుతూ ఇచ్చిన అనుమతులను రద్దు చేసినట్లు కోర్టుకు తెలిపారు. ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు.. అర్ధరాత్రి 1.30 గంటల నుంచి ఉదయం 8.40 గంటల మధ్య సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం ఎలాంటి షోలకు అనుమతి ఇవ్వొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను 2025, ఫిబ్రవరి 21వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు ఆదేశాలతో నిర్మాతలకు బిగ్ షాకే అంటున్నారు సినీ ప్రముఖులు.

## పాఠశాల స్థాయిలోనే రహదారి భద్రత గురించి అవగాహన పెంచుకోవాలి.డాక్టర్ రామ్ధన్



**సీకే న్యూస్ జనవరి 24 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** ధర్మసాగర్ మండల విద్యాధికారి . హనుమకొండ జిల్లా పాలనాధికారి , జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండల స్థాయి లో "రహదారి భద్రత"పై పాఠశాల విద్యార్థులకు ధర్మసాగర్ మండల కేంద్రంలోని , జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు .ధర్మసాగర్ స్కూల్ కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ మాట్లాడుతూ, కాబోయే బాధ్యత గల పౌరులుగా విద్యార్థులంతా రహదారి భద్రత తెలుసుకోవడం చాలా ముఖ్యం .రోడ్డు భద్రత అంటే కేవలం నియమాలు పాటించడమే కాదు . ఇది రహదారులపై నడిచే అందరి ప్రజల భద్రత అని అర్థం చేసుకోవాలి . ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల కారణంగా వేలాది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు.దీనికి ముఖ్య కారణం సరియైన భద్రత మార్గదర్శకాలు అనుసరించకపోవడం వల్లే అన్నారు.సమావేశ అధ్యక్షులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత.సురక్షితమైన బాధ్యతాయుతమైన పౌర సమాజ నిర్మాణంలో విద్యార్థులుగా నిర్మాణాత్మక పాత్ర పోషించాలని అన్నారు . రహదారి భద్రతపై జూనియర్, సీనియర్ విభాగంలో వ్యాసరచన, వకృత్వం ,స్కిట్ మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు కవిత, పద్మజ ,శ్రీనివాసరెడ్డి ,రామకృష్ణ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు ఈ మండల స్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థుల వివరాలు సంబంధిత టీచర్లకు అందజేయగా, వారంతా 24 జనవరి రోజున ప్రభుత్వ బాలిక పాఠశాల లష్కర్ బజార్ , హనుమకొండ యందు జరిగే జిల్లా స్థాయి పోటీలో పాల్గొనాలని మండల విద్యాధికారి డాక్టర్ రమాథన్ తెలియజేశారు

## ట్రాక్టర్ ట్రక్కుల భద్రతపై అవగాహన



**సి కె న్యూస్ ( దమ్మపేట ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**రోడ్లు భద్రత మాస ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం దమ్మపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది . ఈ సదస్సుకు ట్రాక్టర్ యజమానులను ట్రాక్టర్లను స్టేషన్కు తీసుకొచ్చి అవగాహన కల్పించారు . ట్రాక్టర్ ట్రక్కుల వెనకాల రేడియం స్టిక్కర్లను అంటించాలని దీనివల్ల రాత్రి పూట ట్రక్కు కనిపిస్తుందని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు . ట్రాక్టర్ల డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని వెహికల్ ఇన్సూరెన్స్ చేయించాలని తెలిపారు . వెహికల్ ఇన్సూరెన్స్ లేని ట్రాక్టర్లు ను రేడియం స్టిక్కర్లు అంటించని ట్రాక్టర్లును నిబంధనలు పాటించకపోతే వెహికల్ సీజ్ చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## దావోస్ ఎకనామిక్ ఫోరం లో తెలంగాణకు భారీ పెట్టుబడులు



**సి కె న్యూస్ (దమ్మపేట ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**దావోస్ ఎకనామిక్ ఫోరం లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించారని దమ్మపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కాకా రమేష్ శుక్రవారం విలేకరులకు తెలిపారు . రాష్ట్రంలో 9వేల 500 ఉద్యోగాల కల్పనకు ముఖ్యమంత్రి కృషి చేశారని అన్నారు . 20 కంపెనీలతో సీఎం రేవంత్ కీలక ఒప్పందాలను చేసుకుని 49వేల 500 ఉద్యోగాలకు రావడానికి కృషి చేశారని అన్నారు . సీఎం తో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు . కాంగ్రెస్ ప్రభుత్వము 6 గ్యారంటీలను మండలంలో అమలు చేశారని అన్నారు .

# 82 కేజీల గంజాయి పట్టివేత..

- కారుతోపాటు ఇద్దరి వ్యక్తుల అరెస్టు.
- ఒరిస్సా నుంచి కేరళకు అక్రమ రవాణ అవుతున్న గంజాయి.
- సంకట రమేష్, సీఐ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్, ఖమ్మం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,**
ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్, పోలీసులు, ఎస్ఓటీ అనేక రకాల విభాగాలు గంజాయిని అక్రమ రవాణను అడ్డుకుంటున్నారు.ఐనా గంజాయి అక్రమార్కులు శతకోటి ఉపాయాలకు అనంతకోటి మార్గాలు అన్నట్లుగా గంజాయిని అక్రమ రవాణకు శ్రీకారం చుడుతూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడుతున్నారు.

శుక్రవారం ఒరిస్సా నుంచి కేరళకు కారులో అక్రమంగా తరలివెలుతున్న గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్నారు.

వివరాల్లోకి వెళితే. ఒరిస్సా మల్కాన్గిరి జిల్లా నుంచి కేరళకు అక్రమంగా తరలివెలుతున్న గంజాయిని. ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ టీం భద్రాచలం కూనవరం రోడ్డు ఆర్టీఓ చెక్పోస్టు వద్ద పట్టుకున్నారు. కారులో చూస్తే మాత్రం ఎక్కడ గంజాయి కనిపించదు. కాని కారు బ్యాక్ సీట్ల వెనుక ప్రత్యేకమైన అరను తయారు చేసి అందులో పాస్టిక్ కవర్లో ప్యాక్ చేసిన తీసుక వెలుతున్నారు. ఈ విషయాన్ని పసిగట్టిన ఎన్ ఫోర్స్ టీమ్ సీఐ సుంకరీ రమేష్ టీం పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి గంజాయి ప్యాకెట్లను బయటకు తీశారు. వాటిని తూకం వేయగా 82 కేజీలుగా ఉంది. కారుతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

గంజాయిని తీసుక వెలుతున్న కొట్టపంజు బకోర్దీన్, అబ్దల్ నిజాద్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. కేసును భద్రాచలం ఎక్సైజ్ పోలీస్లకు అప్పగించారు. పట్టుకున్న కారు, రెండు సెల్ ఫోన్లు, గంజాయి మార్కెట్ విలువ రూ.కోటీ ఉంటుందని అంచనా వేశారు. గంజాయిని పట్టుకున్న టీంలో హెడ్ కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుళ్లు సుధీర్, వెంకట్, హరిష్, విజయ్ లు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డి, ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టేంట్ కమిషనర్ గణేష్ అభినందించారు.

## నూతన ఏఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు.

జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,** భద్రాచలం నూతన ఎస్పీగా విచ్చేసిన విక్రాంత్ కుమార్ సింగ్ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులైన, జీవి రామిరెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, మహంతి వెంకట కృష్ణాజి కలిసి పుష్పగుచ్చం ఇచ్చి, సాలువ తో ఘనంగా సత్కరించి ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ద్వారా నిర్వహించి నటువంటి కాంపిటీషన్స్ గురించి మాట్లాడుకోవడం జరిగింది, మరియు ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ గురించి జామాయిల్ తోటలో నర్సరీలో దినసరి కూలీగా పనిచేస్తూ ఇప్పుడు ఇంటర్నేషనల్ స్థాయిలో రెండు బంగారు పతకాలు సాధించిన విషయాల గురించి ఏ ఎస్ పికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ అసోసియేషన్ సభ్యులను మరియు జిమ్ కోచ్ జివి రామిరెడ్డి ని అభినందించడంతో పాటు క్రీడా పరమైనటువంటి ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించవచ్చునని ఈ సందర్భంగా ఏఎస్పీ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ జిల్లా కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి ( నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టర్ ) పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.



మాజీ వార్డ్ మెంబర్ బందారు శరత్ బాబు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,** భద్రాచల పట్టణంలో రేషన్ కార్డులు సొంత ఇల్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏ ప్రభుత్వం వచ్చిన ఈ సమస్యలను పరిష్కారం చేయటంలో వైఫల్యం చెందుతున్నాయని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వార్డ్ మెంబర్ బందారు శరత్ బాబు విమర్శించారు. పట్టణంలో సొంత ఇంటి కోసం వేల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని ప్రజల కనీస అవసరాలు అయిన వాటిలో ఇల్లు అనేది ఎంతో ముఖ్యమైనదని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగి అప్లై చేసిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అంతేకాకుండా అర్హత కలిగి అప్లై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలు వీటి కోసం ప్రభుత్వాలు మారిన ప్రతి సమయంలోనూ ప్రజలు దరఖాస్తులు చేస్తున్నారని అయినా సమస్య పరిష్కారం కావడం లేదని శరత్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. భద్రాచలం పంచాయతీ పరిధిలో 80 వేల జనాభా ఉంటే ఒకేరోజు గ్రామ సభ పెట్టడం సరైన పద్ధతి కాదని అధికారులు మరోసారి పునరాలోచించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగించాలని కోరారు. అదేవిధంగా ఇప్పటికే కేటాయించిన డబ్బులు బెడ్ రూముల కు వసతులను కల్పించడంతోపాటు అసంపూర్తిగా మిగిలి ఉన్న డబుల్ బెడ్ రూమ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు అందివ్వాలని బందారు శరత్ బాబు అధికారులను కోరారు


## ఓపెన్ టెన్త్, ఇంటర్ ఫైనల్ అడ్మిషన్స్ గడువు జనవరి 29 వరకు పొడగింపు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 24,**తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్,ఇంటర్ 2024-25 ఫైనల్ అడ్మిషన్స్ గడువు జనవరి 29వ తేదీ వరకు పొడిగించ బడినట్లు స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏ. ఐ కోఆర్డినేటర్ జి.భాస్కరరావు శుక్రవారం ఒక ప్రకటన లో తెలియజేసినారు. అడ్మిషన్స్ పొందుటకు ఇదే చివరి అవకాశమని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. ఏప్రిల్ చివరి వారం నుండి నిర్వహించబడే వార్షిక పరీక్షలకు తమ సెంటర్ నందు ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పి సి పి క్లాసులు నిర్వహించ బడుతున్నాయని అడ్మిషన్స్ పొందిన అభ్యర్థులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరినారు. మరిన్ని వివరాలకు 9866806532 నంబర్ ను సంప్రదించాలని తెలియజేసినారు.

## నేషనల్ చిల్డ్రన్స్ డే ఘనంగా కరీంనగర్ ప్రభుత్వ పాఠశాలలో






**జనవరి 24 (సీ కే న్యూస్) చేగుంట:**మెదక్ జిల్లా చేగుంట మండల్ కరీంనగర్ ప్రభుత్వ పాఠశాలలో 24.01,2025 శుక్రవారం నాడు, గర్ల్స్ చిల్డ్రన్స్ ఇంపవర్ మెంట్ నేషనల్ డే ఘనంగా చిల్డ్రన్స్ డే ప్రధాన ఉపాధ్యాయురాలు, పిల్లలతో కలిసి ఘనంగా చిల్డ్రన్స్ డే నిర్వహించారు, ఈ కార్యక్రమంలో, సంధ్య, వాణి, సునీత, ఉపాధ్యాయులు, హెచ్ఎం, గంగా రామ్

జగన్ లాల్, పెంట గౌడ్, విజయేంద్ర రెడ్డి, కృష్ణమూర్తి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# మహిళలకు రక్షణ కల్పించాలి.....!

**దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి.**

**భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ ని కలిసిన దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,**రోజురోజుకీ మహిళలపై పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు కృషి చేయాలని ఇంటా బయట మహిళల పై జరిగే దాడులను నివారించేందుకు నిఘా వ్యవస్థను పెంచాలని దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి కోరారు. శుక్రవారం దిశ ప్రొటెక్షన్ ఫౌండేషన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎదురవుతున్న పలు సమస్యలను ఏఎస్పీ విక్రాంత్ కుమార్ దృష్టికి వారు తీసుకువెళ్లారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణిల ఆదేశానుసారం మహిళల కోసం దిశ అనేక రకాల సామాజిక సేవ కార్యక్రమం నిర్వహిస్తుందని ఏఎస్పీకి తెలిపారు. అదే సందర్భంలో జిల్లా వ్యాప్తంగా గంజాయి గుడుంబా వంటి మత్తు పానీయాలకు యువత బానిసలు అవుతున్నారని ఆ మత్తులో యువతులపై మహిళలపై దాడులు రోజురోజుకి పెరిగిపోతున్నాయని వాటిని నివారించేందుకు నిఘా వ్యవస్థ పెంచాలని ఏస్పిని కోరారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పోలీసు వ్యవస్థ ఆదర్శవంతంగా పనిచేస్తుందని అన్నారు. తను కలిసిన దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులను ఉద్దేశించి ఏఎస్పి విక్రాంత్ కుమార్ మాట్లాడుతూ మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన ఏ సమయంలో వచ్చిన పోలీస్ స్టేషన్ తలుపు తెరిచి ఉంటాయని మహిళ రక్షణ కోసం 24 గంటల పాటు పోలీసు వ్యవస్థ పని చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా సభ్యులు పాల్గొన్నారు

# హెల్త్ ఎవర్నెస్ అవగాహన సదస్సును ఏర్పాటు చేసిన సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా .



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,**
కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు హెల్త్ ఎవర్నెస్ అవగాహన సదస్సును సింగరేణి మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం పరశురాములు సమక్షంలో శుక్రవారంన డాక్టర్ డి . లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ తో ఆరోగ్యం పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.

ముందుగా రుద్రంపూర్ డిస్పెన్సరి నందు బయో మెడికల్ వేస్టేజ్ పై మెడికల్ సిబ్బందికి అవగాహన సదస్సును డాక్టర్ నిర్వహించి అనంతరం కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం సిబ్బంది కొరకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు ను నిర్వహించారు.

ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి హెల్త్ క్యాలెండర్ లో భాగంగా ఈ జనవరి నెలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు మరియు బయో మెడికల్ వేస్టేజ్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పక శిరస్త్రాణం (హెల్మెట్) ధరించి ప్రయాణించాలని అలాగే కార్ లో ప్రయాణించేటప్పుడు తప్పక సీట్ బెల్ట్ పెట్టుకుని ప్రయాణించాలని తద్వారా ప్రయాణం చేసేవారు సురక్షితంగా ప్రయాణం చేయవచ్చని అలాగే వాహనాలపై అధిక వేగంగా ప్రయాణం చేయకూడదని తెలియజేశారు. అలా చేయడం ద్వారా వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు కూడా భద్రతగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఉద్యోగులు విధులకు వచ్చేటప్పుడు తప్పక పై తెలిపిన సూచనలను పాటించి వారు మరియు వారి కుటుంబ భద్రతతో ఉండాలని ఇటువంటి భద్రతా అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.

డాక్టర్ డి లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిల్ హాస్పిటల్ రోడ్డు భద్రత అవగాహన సదస్సును వివరిస్తూ మరియు హ్యూమన్ మెటాప్న్యూమో వైరస్ ( హెచ్ఎంటివి ) వైరస్ గురించి తెలియజేశారు

ఒక వైరస్ మరియు శ్వాసకోశ అనారోగ్యానికి సాధారణ కారణం. దీనిని 2001లో నెదర్లాండ్స్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

ఈ వైరస్ ముఖ్యంగా పిల్లలు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కలిగిన వ్యక్తులు మరియు 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలు హెచ్ఎంటివి సంక్రమణ నుండి సంక్రమణను అభివృద్ధి చేయడానికి చాలా అవకాశం ఉంది అని తెలియజేసారు.

హెచ్ పి ఎం పి సోకిన వ్యక్తితో సన్నిహితంగా ఉండటం ద్వారా లేదా దానిపై ఉన్న వైరస్‌తో ఉన్న వస్తువులను లేదా వస్తువులను (డోర్ హ్యాండిల్స్, బొమ్మలు, ఫోన్‌లు మొదలైనవి) తాకి, ఆపై ముక్కు, నోరు లేదా కళ్లను తాకడం వ్యాపిస్తుందని అన్నారు.

హెచ్ ఎఫ్ పి వీ సాధారణంగా జలుబు వంటి లక్షణాలను కలిగి ఉంటుంది, ఇది దాదాపు 2-5 రోజుల పాటు ఉంటుంది, అయితే మీరు ఎంత అనారోగ్యానికి గురవుతారు మరియు సాధారణంగా లక్షణాలు తగ్గుతాయని అన్నారు.

హెచ్ ఎఫ్ పి వీ బారిన పడిన చాలా మంది పిల్లలు 5 లేదా అంతకంటే తక్కువ వయస్సు గలవారు. తక్కువ సంఖ్యలో పిల్లలు (5-16%) సోకిన న్యుమోనియా వంటి తక్కువ శ్వాసకోశ సంక్రమణను అభివృద్ధి చేస్తారని అన్నారు.

హెచ్ ఎఫ్ పి వీ సాధారణంగా దగ్గు మరియు తుమ్ములు లేదా బొమ్మలు లేదా డోర్క్‌నాబ్‌ల వంటి వాటిపై వైరస్ ఉన్న వస్తువులను తాకడం ద్వారా సోకిన వారితో సన్నిహిత సంబంధం ద్వారా వ్యక్తి నుండి వ్యక్తికి వ్యాపిస్తుంది. సాధారణంగా ఈ వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజుతో పాటు ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (ఎఫ్, ఎ) కే. హనా సుమలత, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, ఏరియా రక్షణ అధికారి ఎం. వెంకటేశ్వర రావు, డాక్టర్ ఎం.పరశురాములు, మెడికల్ సూపర్డెంట్, డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, ఏం మురళి, సీనియర్ పిఓ, నాగభూషణం ఎస్ఈ (ఐఈడి), మరియు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే నిర్వాదిక సమ్మె తప్పదు.....!

- సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి.
- సిఐటియు ఆధ్వర్యంలో ఆర్ ఎం ఓ సంతోష్ కి వినతి పత్రం అందించిన ఏరియా ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,**భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, ఉద్యోగులు కార్మికులకు రావలసిన వేతనాలను ఫిబ్రవరి ఒకటో తారీకు నాటికి విడుదల చేయకపోతే ఫిబ్రవరి 2 నుండి సిఐటియు ఆధ్వర్యంలో నిర్వాదిక సమ్మెకు దిగుతామని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల వేతనాల విడుదల కోసం ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఓ సంతోష్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ లో వివిధ వి భాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్, కార్మికులు సుమారు వందమంది ఉన్నారని అన్నారు. ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కార్మికుల గోడు పట్టించుకునే నాధుడే లేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ నుంచి సూపర్నెంట్ దాకా అందరికీ వినతి పత్రాలు ఇచ్చిన స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గ కి ఎంపీ బలరాం నాయక్ కి వినతిపత్రాలు ఇచ్చినా అదేవిధంగా మంత్రులకు ఇచ్చిన కార్మికుల సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలే కడుపుల తో పస్తులు ఉంటూ హాస్పటల్ ఎమర్జెన్సీ అని చెప్పి పని చేస్తున్నా అధికారులకు గాని ప్రజా ప్రతినిలో గాని కార్మికులపై దయ కలగడం లేదని ఇటువంటి అనువర్యా పరిస్థితుల్లో ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు వేచి ఉండి ఆలోపు జీతాలు రాకపోతే ఫిబ్రవరి 2వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగుతారని నర్సారెడ్డి హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఈ విషయం లో జోక్యం చేసుకొని వెంటనే కార్మికుల వేతనాల సమస్యను పరిష్కరించాలని వారికి జీతాలు వచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమా, రమణ , కృష్ణ , రమేష్ , నాగరాజు, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ బాలికల దినోత్సవం



**సీకే న్యూస్ జనవరి 24 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**జన విజ్ఞాన వేదిక, ధర్మసాగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని బాలికా సాధికారతపై సదస్సు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ సదస్సుకు హాజరైన జీవశాస్త్ర ఉపాధ్యాయులు కవిత మాట్లాడుతూ , సమాజంలో బాలికల సంరక్షణ వాళ్ళ హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల గూర్చిన అవగాహన బాలికలు పొందడం నేటి ముఖ్య ఉద్దేశం.పురుషుల అక్షరాస్యత మన దేశంలో 83 శాతం ఉంటే మహిళల అక్షరాస్యత 70% మాత్రమే ఉంది. బాలికల సాధికారత వస్తేనే మహిళల సాధికారత వస్తుంది. అందుకు విద్య ఏకైక మార్గం అన్నారు .జన విజ్ఞాన వేదిక ప్రచురించిన ఆడపిల్ల దేశానికి గర్వకారణం, అనే బ్యాడ్జీలను విద్యార్థులు ధరించి, కూతురు దేశానికి గర్వకారణం అనే బ్యాడ్జీలను ఉపాధ్యాయులు ధరించి ర్యాలీ నిర్వహించారు . ఉపాధ్యాయులు సురేష్, కిరణ్మయి, రామకృష్ణ ,సుధీర్ రెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయురాలు ప్రసన్న సమన్వయం చేశారు.

# క్రీడాకారులు తమ ప్రతిభతో గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలి.

**రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,**క్రీడాకారులు తమ ప్రతిభతో గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

పాత పాల్వంచ లోని సాయి యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.

శుక్రవారం పాత పాల్వంచలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో కొత్వాల పాల్గొని, ప్రసంగిస్తూ గెలుపు ఓటముల ను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయనీ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని కొత్వాల అన్నారు.

క్రికెట్ పోటీల విజేతలు

క్రికెట్ పోటీలో మొదటి బహుమతి ఫరీద్ - 7 జట్టు గెలుచుకోగా, వీరికి యూత్ కాంగ్రెస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ రూపాయలు 30,000 /- నగదు, షిల్డు స్పాన్సర్ చేశారు.

రెండవ బహుమతి యాసిన్ - 7 జట్టులి గెలుచుకోగా, వీరికి పాత పాల్వంచకు చెందిన చిన్న పండు రూపాయలు 15,000 /- నగదు, షిల్డు స్పాన్సర్ చేశారు.

ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సాయి యూత్ సభ్యులు గంగపురి శశి, కంచర్ల ప్రవీణ్, గంగపురి సతీష్, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, చిన్న పండు, ఉండేటి శాంతి వర్ధన్, అజిత్, ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి పుణ్యక్షేత్రంలో ఫిబ్రవరి 8న అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,**
భద్రాద్రి పుణ్యక్షేత్రంలో ఫిబ్రవరి 8న అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం జరగనున్నట్లు శ్రీ జీయర్ మఠం అధ్యక్షులు తెలిపారు. 20,000 మంది భక్తులతో విరాట్ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి నేతృత్వంలో ఒకేసారి 20వేల మంది భక్తులతో కలిసి పారాయణం చేయనున్నట్లు తెలిపారు. భగవద్గీతలో భీష్ముడు పాండవులకు ప్రవచనం చేసిన విష్ణు సహస్రనామ పారాయణం చేసిన రోజు భీష్మ ఏకాదశి రోజు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భద్రాచలం లోని జూనియర్ కళాశాల మైదానంలో సాయంత్రం ఐదు గంటల నుంచి 8 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు భద్రాద్రి ఆలయం నుంచి ఊరేగింపుగా సీతారాముల తో బయలుదేరి జూనియర్ కళాశాల మైదానం వరకు వెళ్లి అక్కడ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. పారాయణానికి వచ్చే భక్తులకు ఉచితంగా విష్ణు సహస్రనామ పుస్తకాన్ని ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# వేములకొండ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ సజావుగా జరిగింది.



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 24.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం సజావుగా జరిగిందని అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అదేవిధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని.

దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లను అధికారులు అందరికీ చదివే వినిపించినారని. ఇంకా ఎవరైనా తర్వాత గల వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని అందరికీ గ్రామ సభ ద్వారా తెలియజేసి నారని గ్రామ పెద్దలు మీడియా ద్వారా మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి కేశిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి పలుపుల రాములు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రసూల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీపీ చరవతో ఒక మహిళను శ్రీ స్వామి వివేకానంద అనాధ ఆశ్రమం నకు చేర్చిన 4వ పట్టణ పోలీస్




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 24 :** వన్ టౌన్ నందు ఉన్న శ్రీ స్వామి వివేకానంద అనాధాశ్రమంకు, గత 6 రోజులుగా రైల్వే స్టేషన్లో ఉంటున్న ఒక మహిళను, కొంతమంది స్థానికులు పోలీస్ వారికి తెలియచేయగా పోలీస్ కమిషనర్ శంక బ్రత బాగ్చి ఆదేశంతో 4వ పట్టణ పోలీస్ వారి బృందం వివేకానంద అనాధ ఆశ్రమం నాకు చేర్చారు. సంస్థ అధ్యక్షులు అప్పారావు ఆమెను వివరాలు అడుగగా తన పేరు తిప్పలూరు. దేవి అని, ఆమెది బరంపురం దగ్గర పాత్ర పురంలో కొడుకు కోడలు దగ్గర ఉండేదాన్ని, అని తెలియజేసింది, ఆమె ఆశ్రమంలో చక్కగా ఉంటుంది. పోలీస్ కమిషనర్ ఎందరో అభాగ్యులకు మానవత్వంతో, సేవలందిస్తున్న పోలీస్ కమిషనర్ కి ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు అభినందనలు తెలియజేశారు.

# శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ని దర్శించుకున్న విల్లూరి భాస్కర్ రావు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 24 :** విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డులో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి శుక్రవారం సందర్భంగా అమ్మవారి కి స్థానిక 35 వార్డ్ కార్పొరేటర్ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ విల్లురి భాస్కరరావు దర్శనం చేసుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది పూజా తదనంతరం అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణం కోసం ఆలయ ప్రణాళిక చిత్రాన్ని పర్యవేక్షణ చేసి తగు సూచనలు సలహాలు చేసి రాజగోపురం మరియు ఆలయ పునర్నిర్మాణం రాబోయే తరాలకి తలమానికంగా ఉండే దిశగా ఆలయాన్ని నిర్మించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది కార్యక్రమంలో 35 వ వార్డు నాయకులు కార్యకర్తలు దేవాలయ సిబ్బంది అమ్మవారి భక్తులు పాల్గొనడం జరిగినది.

# దేశ ఖ్యాతిని చాటి చెబుతున్న మన జాతీయ గీతం మేయర్ హరి వెంకట కుమారి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 24 :** ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ కలం నుంచి జాలు వారిన ఆణిముత్యమైన మన జాతీయ గీతం జనగణమన మన దేశ ఖ్యాతిని నలు దిశల వ్యాపింప చేస్తోందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మన రాజ్యాంగం 1950వ సంవత్సరం జనవరి 24వ తేదీన జనగణమన గీతాన్ని జాతీయ గీతంగా గుర్తించి మన రాజ్యాంగంలో పొందు పరిచిన సందర్భంగా శుక్రవారం నగరంలోని ఎంవిపి కాలని ఎఎస్ రాజా కళాశాల మైదానంలో ఎ క్రియేటివ్ మేకర్స్ ఇన్ ఈవెంట్స్(యాక్మి) ఆధ్వర్యంలో నిర్వహించిన జనగణమన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్ర నాథ్ ఠాగూర్ రచించిన జనగణమన మనదేశ పౌరులందరిలోనూ మంచి దేశ భక్తిని రగిలించడమే కాకుండా మన దేశ ఖ్యాతిని నలు దిశలా వ్యాపింప చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి నెల మూడో శనివారం శ్రమదానం చేసి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్చతా ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షణలో విశాఖ నగరానికి నాలుగో ర్యాంక్ రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని అరికట్టేందుకు మొక్కలు విరివిగా నాటాలన్నారు. వారానికి ఒక సారి పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ ద్వారా ప్రయాణం చేస్తే వాహన కాలుష్యం కొంచెమైనా తగ్గుతుందన్నారు. ఈ విధంగానే తాను ప్రతి సోమవారం తమ ఇంటి నుంచి జీవీఎంసీ కార్యాలయానికి బస్సులోనే వస్తున్నా నన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు యాక్మి స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పొలమరశెట్టి ప్రతాప్ విన్సెంట్ మాట్లాడుతూ జాతీయ గీతం జనగణమన ను మన రాజ్యాంగంలో పొందుపరిచిన జనవరి 24వ తేదీని తాము గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ విధంగా కార్యక్రమాలు చేస్తున్నా మన్నారు. తాము చేసిన కార్యక్రమాలకు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ తో సహా ఇప్పటి వరకు మొత్తం 7 రికార్డులు నమోదయ్యా యన్నారు. నగరంలోని వివిధ విద్యా సంస్థల నుంచి సుమారు రెండు వేల మంది హాజరైన ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఆళ్వార్ దాస్ విద్యా సంస్థల ప్రతినిధి సుంకరి రాహుల్, యాక్మీ సంస్థ ప్రతినిధులు బుద్ధ రాంజీ, పర్వేశ్, ఆనంద్ కుమార్, కౌశిల్ ఫెలిక్స్, మేరి హెలెనా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఈవెంట్ సిఎస్ఆర్ పార్టనర్స్ గా ఎస్ ఆర్ కె ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్, పైడా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, మెడకవర్ హాస్పిటల్స్, శ్రీ ఆది లక్ష్మి జ్యుయలర్స్ వ్యవహరించారు.

# చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

- సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి.
- ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 24,** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో -ఆర్డినేషన్ సెంటర్లి ను సందర్శించారు. ఇప్పటి వరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,ఎస్సైలు రవి,జుబేదా బేగం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వేములకొండ గ్రామంలో గ్రామ సభ రసాభాసగా ముగిసింది.

మాజీ సర్పంచ్ ఆకుల వెంకటేశం.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో.

ప్రజా పాలన గ్రామసభ రస బసగా ముగిసిందని,మాజీ సర్పంచి ఆకుల వెంకటేశం మీడియాతో మాట్లాడుతూ.

ఇప్పటికైనా అధికారులు నాయకులు అసలైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందే విధంగా వారికి న్యాయం చేయాలని మాట్లాడినారు.

# జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంపూర్ణ సహకారం

- డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 24 :** జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ.. ఔత్సాహికులకు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. అన్ని రకాల సాంకేతిక అంశాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి అన్ని విధాలుగా సహకారం అందించాలని సూచించారు. సమావేశంలో భాగంగా గతంలోని అజెండా అంశాలపై తీసుకున్న చర్యల గురించి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి. ఆదిశేషు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో అధికారులు పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద గల రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్.వో.బి.), పెదగంట్యాడ, అగనంపూడి, ఆటోనగర్లలో ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణాలకు, పరిశ్రమల నిర్వహణకు అవసరమైన నీటి వనరులను సమకూర్చాలని, సొసైటీ భవనాల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూ సేకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ అంశాల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంసీ సెక్టార్ల ఏర్పాటులో చురుగ్గా వ్యవహరించాలన్నారు. కోర్టు కేసులు, ఆక్రమణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు.సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, ఐలా ప్రతినిధులు, పారిశ్రామకవేత్తలు, ఇతర విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో 10 సంవత్సరాల వేడుకలు.



**ఆడపిల్లలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి**

**మగవారి కన్నా ఆడవారు అన్ని రంగాల్లో ముందుండాలి.**

**జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి శ్రీమతి జేఎం స్వర్ణ లత లెనినా**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 24,** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడవో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి. జాతీయ బాలికల దినోత్సవం ని పురస్కరించుకొని పి జి ఎస్ డబ్ల్యు ఆర్ జెసి నవభారత్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డి ఎల్ ఎస్ ఏ సెక్రెటరీ భానుమతి పిల్లలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆడ పిల్లలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని, ఆడ పిల్లలు లేనిదే సమాజం లేదని అలాగే మగవారు కన్న ఆడవారు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్నారని తెలిపారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జేఎం స్వర్ణ లత లెనిన మాట్లాడుతూ బాలల హక్కులు, బాల్య వివహాలు, న్యూట్రిషన్ ఫుడ్ గురించి వివరించారు ఐసిడిఎస్ సీడీపీవో లక్ష్మీ ప్రసన్న విద్యార్థులకు బాలిక దినోత్సవ శభాకాంక్షలు తెలిపి బాలల చట్టాలను బాలల అక్రమ రవాణా, హెల్ప్ లైన్ నంబర్స్ 181,1098 గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మిథిలా మాట్లాడుతు బాలికల విద్య మహిళా సమానత్వ మహిళా సాధికారత గురించి అన్ని రంగాలలో బాలికలు ముందు వుండాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ సభ్యులు నిరంజన్.ఐసీడీఎస్ సూపర్వైజర్లు రమాదేవి, దీప, సుధతి, కవిత. మాధవి,రత్న కుమారి,అశోక మాలతి., సి డబ్ల్యు సి మెంబర్ సాధిక్ పాషా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హరికుమారి వారి సిబ్బంది మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ సంతోష రూప జెండర్ స్పెషలిస్ట్ జహేద, సాహితి, ఎస్ ఎఫ్ ఎల్ స్వాతి, అకౌంటెంట్ ప్రియాంక, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ శుభ శ్రీ, రాజమని, సునీత, శారద, వెంకట లక్ష్మీ, పాఠశాల ఉపాద్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# అనకాపల్లి జిల్లాలోని జాతీయ రహదారుల విస్తరణ ఎంపీ సి.ఎం. రమేష్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 24:** ఇటీవల జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో డిశెంబర్ 3న లోక్ సభ 377 నిబంధన కింద ఎంపీ సి.ఎం. రమేష్ చర్చించిన అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఉన్న జాతీయ రహదారుల విస్తరణ నిర్వహణ అంశాన్ని పరిశీలించడం జరిగిందని కేంద్ర రోడ్ రవాణా, జాతీయ రహదారుల శాఖ సహాయ మంత్రి అజయ్ తమ్తా లేఖ వ్రాశారని ఎంపీ తెలిపారు.

విశాఖపట్టణం నగరం నుంచి వెళ్లే జాతీయ రహదారి (ఎన్ హెచ్-16) లోని ఒక విభాగం 732.200 కి.మి. నుండి 741.256 కి.మి. అనకాపల్లి జిల్లాలో రోడ్ రవాణాకు అనుకూలమైన స్థితిలో ఉందని, ఈ రహదారులన్నీ క్రమం తప్పకుండా నిర్వహణలో ఉంటాయని, ఈ విభాగంలో ఓవర్ లే పనులు కూడా ప్రారంభమై తొమ్మిది కిలో మీటర్ల రహదారి ఒకవైపు పూర్తి చేయడం జరిగిందని, జనవరి నెలాఖరులోపు మిగిలిన పనులు పూర్తయ్యే అవకాశం ఉందని మంత్రి తన లేఖలో పేర్కొన్నారని, ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి అజయ్ తమ్తా కు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం. రమేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

# 857 కంటి ఆపరేషన్లు నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం.

- డా. భాస్కర్ నాయక్,
- చీఫ్ మేనేజర్ ఎస్బిఐ ఆఫ్ ఇండియా మధు సూధనాశాస్త్రి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ వాసవి అసోసియేషన్ యుఎస్ఎ. వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో 5వ బ్యాచ్లో భాగంగా నేడు కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు. నేటి వరకు ఉచితంగా 700 మందికి కళ్ళజోళ్ళ పంపిణీ చేసి, ప్రఖ్యాతి చెందిన 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్లో సుమారు 857 మందికి కంటి ఆపరేషన్లు 21 బ్యాచ్లుగా నిర్వహించినారు. ఈ కార్యక్రమం కు డిఎం, డా. భాస్కర్ నాయక్, చీఫ్ మేనేజర్ ఎస్బిఐ ఆఫ్ ఇండియా మధుసూధనా శాస్త్రి ముఖ్య అతిధులుగా, అతిధిగా డా. బాలాజీ లు పాల్గొని కళ్ళజోళ్ళు పంపిణీ చేసి అనంతరం వారు మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడి, వారికి కావలసిన పూర్తి సహకారం అందజేస్తామని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో భాగంగా డా. ఎస్. ఎల్.కాంతారావు డిస్ట్రిక్ కో ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం బి.రాహుల్ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి సారథ్యంలో ఈ కార్యక్రమమును నిర్వహించామని వారికి ధన్యవాదాలు తెలుపుతూ, నేటి వరకు 857 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశామని, మిగిలిన 2 శిబిరాలు ఈ నెల 28, 31వ తేదీల్లో నిర్వహిస్తామని తెలిపినారు.


ఈ కార్యక్రమంలో డా. ఎస్. ఎల్. కాంతారావు, లయన్.జి. రాజారెడ్డి, లయన్ వై. సూర్యనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వరరావు, ఆప్తల్మిక్ అధికారులు జి.సంజీవరావు, వి.శ్రీనివాసరెడ్డి, తిరుమలరావు, మారుతి కళాళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్రకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వనమా రాఘవ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,** జన్మదినం జరుపుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మంలోని స్వగృహానికి వెళ్లి గజమాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్. వనమా రాఘవ వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారి నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, మాజీ ఎంపీపీలు బాదావత్ శాంతి, బుక్య సోనా, కౌన్సిలర్ రుక్మిందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనగాల బాలకృష్ణ, చందు నాయక్, రవిచంద్ర, ఆర్ కే, శ్రీరాములు, పూసల విశ్వనాథం, ఆరిఫ్ ఖాన్, నవతన, బొమ్మిడి రమాకాంత్, హైమత్, బంధుగుల శ్రీధర్, మంజుల, వినోద్, మజీద్, గౌస్, కొయ్యాడ శీను, సురేందర్, రామారావు, బాచి, పూల రవీందర్ మరియు బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు దానయ్య కు గణసన్మానం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు గుండు దానయ్య వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసినారు .

వారిని వారి బంధువులు చెరుకు మహేష్ గౌడ్ మరియు రాగీరు మల్లేష్ గౌడ్ కలసి గుండు దానయ్యను శాలువాతో సన్మానం చేసినారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

- ప్రజల్లో విశ్వాసం కోల్పోయి మతి భ్రమించి బీఆర్ఎస్ చిల్లర చేష్టలు
- అభివృద్ధి పథకాలను అడ్డుకుంటే ఉపేక్షించేది లేదు.
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 24,**అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచలన నిర్ణయాత్మకథలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఐదున్నర లక్షల మంది నిరుపేదలకు మొదటి దఫాలో ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం రావణ కాష్టంలా మారిందని, ప్రజాపాలన గాలికి వదిలి అక్రమార్జనే ధ్యేయంగా బీ.ఆర్.ఎస్ నేతల పాలన సాగిందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే, జీర్ణించుకోలేని బీ.ఆర్.ఎస్ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల చిల్లర మల్లర ఘర్షణలు చేస్తూ, తమ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, పేదలకు అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని చూసే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం మండల తహశీల్దార్ నాగ భవానితో కలిసి మండల వ్యాప్తంగా 131 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇస్లావత్ రెడ్యా నాయక్, మూడ్ సంజయ్, తౌడోజు చిన్న భిక్షుమయ్య, గణేష్, మాజీ సర్పంచ్ బోడ సరిత, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ తాటి పాముల సురేష్, బోడు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్, జిల్లా మహిళా నాయకురాలు బండ్ల రజినీ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరూరు గ్రామంలో. గ్రామ సభ ప్రజాపాలనలో ప్రజలు పెట్టుకున్న దరఖాస్తుల వివరాలు చదవడం తప్ప మరి ఏమి చేయలేదు.

బిజెపి పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ మెంబర్ వెలిమినేటి వెంకటేష్.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 24.** యాదాద్రి భువనగిరి మండలం అరూరు గ్రామంలో గ్రామ సభలలో కనీస సమాచారం లేకుండా లబ్ధిదారుల వివరాలను ఎవరిని అడిగి ఎంపిక చేయలేదని.

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెబుతుంటే గ్రామ సభలలో అధికారులు లబ్ధిదారులను గుర్తించకపోవడం వెనక మతలభూ ఏమిటని అది ప్రజలకు వివరించాలని.

ప్రజా ప్రతినిధుల కను సన్నుల్లో సంక్షేమ పథకాల జాబితా తయారవుతుందని విమర్శ వస్తుందని, ఇప్పటికైనా అసలైన నిరుపేదలను గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చర్య తీసుకోవాలని మీడియా ద్వారా కోరినారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్




**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి ప్రజాపాలన వార్డు సభల కార్యక్రమమును ఈ రోజు పలు వార్డుల యందు వార్డు సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మరియు రేషన్ కార్డుల జాబితాను చదివి వినిపించడం జరిగినది. ఈ సందర్భంగా మేయర్ శ్రీమతి దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, పథకాలు ప్రతి అరులైన లబ్ధిదారులకు ఇవ్వాలని ఉద్దేశంతో ఈ ప్రజాపాల గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారు గ్రామసభలో లబ్ధిదారులను ఎంపిక చేసి అదే విధంగా ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉండి ఎంపిక కాకపోతే మళ్లీ పేర్లు నమోదు చేసుకునే అవకాశం కల్పించడం కోసమే ఈ గ్రామ సుభను.నిర్వహిస్తున్నామన్నారు ఇట్టి కార్యక్రమంలో గౌరవ మేయర్ శ్రీమతి దొంత గాని శాంతి, గౌరవ కమీషనర్ డి. డాకు నాయక్, మేనేజర్ నగేష్ బాబు, ఆర్ ఓ వెంకటేష్, జూనియర్ అసిస్టెంట్ లు,కార్పొరేటర్లు, ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలు




**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** డ్రైవర్స్ డే ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుషాయిగూడ డిపో నందు డ్రైవర్స్ డే వేడుకల్ని ని ఘనంగా జరుపుకున్నారు ఈ డ్రైవర్స్ డే లో భాగంగా డ్యూటీ కి వెళ్లే ప్రతి డ్రైవర్ కు ఒక గులాబీ పువ్వు ని ఇచ్చి వారికి అభినందనలు తెలియజేశారు ఈసీఐఎల్ బస్ స్టేషన్ లో బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ పిల్లలకు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించి అందులో ఎంపికైన 15 మందికి ఈ సెల్ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన డ్రైవర్స్ డే సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి. అంజయ్య సర్కిల్ ఇన్స్పెక్టర్ కుషాయిగూడ చేతుల మీదుగా బహుమతి అందజేయడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ డ్రైవర్లు విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదు అని డ్యూటీకి మధ్య తగినంత నిద్ర ఉండవలెను మంచి ఆహారపు అలవాట్లతో ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ విధులు నిర్వహించవలెనని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ డ్రైవర్లు క్రమశిక్షణతో డ్యూటీ చేయాలని బస్ బే లలో బస్ లు ఆపాలని,తెలిపారు ఆ తర్వాత సిబ్బంది అందరూ కూడా ఈసీఐఎల్ బస్టాండ్ నుంచి కుషాయిగూడ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో గత 30 సంవత్సరాలుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రమాదక డ్రైవర్లు ఇద్దరినీ సన్మానించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మెకానిక్ ఆనందరావు అసిస్టెంట్ మేనేజర్ మెకానిక్ వ్యాస్ నరసింహారావు వెంకటరెడ్డి గోపాల్ సివి రెడ్డి , సెక్యూరిటీ సిబ్బంది కె ఎస్ రెడ్డి, కంట్రోలర్ పిఆర్ఎన్ రెడ్డి డ్రైవర్ విద్యాసాగర్ హరిలాల్ డ్రైవర్లు కండక్టర్లు ప్రయాణికులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెం హైస్కూల్లో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం





### హాజరైన ఐసీడీఎస్ సూపర్వైజర్ సత్యవతి

**తల్లాడ / జనవరి / 24 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో జాతీయ బాలికల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. బాలికలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా బాలికల ఆవశ్యకత గురించి ఆమె క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ గిరిజ, అంగన్వాడీ టీచర్ లు కోపెల మీనా కుమారి, కోటేశ్వరి, నర్సమ్మ,ఆయా ఇశ్నపల్లి ఇన్నర్మ, విద్యార్థినీలు, చిన్నారులు పాల్గొన్నారు

## కొత్తగూడెం క్లబ్ సెక్రటరీగా కోనేరు పూర్ణ చంద్రరావు ఎన్నిక.



**తండ్రికి తగ్గ తనయుడిగా పేరుగాంచిన పూర్ణ.**

**స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు నిర్మింప చేసిన కొత్తగూడెం క్లబ్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 24,**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యంత పేరుగాంచిన కొత్తగూడెం క్లబ్ సెక్రటరీ గా కోనేరు పూర్ణచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శుక్రవారం కొత్తగూడెం క్లబ్ పాలకమండలి నిర్వహించిన సమావేశంలో కోనేరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ మంత్రి,ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు ఆప్తుడుగా ఉన్న స్వర్గీయ కోనేరు నాగేశ్వరావు ప్రముఖ పారిశ్రామికవేత్త నవభారత్ యజమాని సహకారంతో కొత్తగూడెం క్లబ్బును నిర్మింపజేయడం జరిగింది. కొత్తగూడెం ప్రాంతంలో రాజకీయ పార్టీల సమావేశాల తో పాటు, అన్ని వర్గాల ప్రజలకు వివాహ వేడుకలకు అందుబాటులో ఉండేది. కొత్తగూడెం క్లబ్ కు తొలుత నాగేశ్వరావు అన్ని తానై నిర్వహించారు. కాలక్రమీణ ఈ కొత్తగూడెం క్లబ్ కు అధ్యక్షులుగా కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎవరు ఉన్నప్పటికీ సదరు అధికారి అధ్యక్షులుగా కొనసాగుతూ వచ్చారు. చాలాకాలం ఈ క్లబ్బుకు డాక్టర్ రమేష్ బాబు సెక్రెటరీ గా కొనసాగారు. అనివార్య కారణాల కారణంగా డాక్టర్ రమేష్ బాబు క్లబ్ సెక్రటరీ పదవికి రాజీనామా చేయడంతో నూతన సెక్రటరీగా కోనేరు పూర్ణచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కోనేరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల రాజకీయ వ్యాపార వర్గాలతో పాటు రాజకీయాలకు అతీతంగా ఉన్న ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం కై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రచారం.

- ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి: పి డి ఎస్ యు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,** ఫిబ్రవరి 4 5 తేదీల్లో భద్రాచలం పట్టణం బత్తుల నగర్ (శుభం ఫంక్షన్ హాల్) లో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ పిలుపునిచ్చారు. శుక్రవారం భద్రాచలం పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేల శివ ప్రశాంత్ అధ్యక్షత వహించగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజికించుకు నేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారం లోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి సారించడం లేదనే సత్యాన్ని రాష్ట్రంలో మేధావులు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు గుర్తించారని వారు అన్నారు. ఎందుకంటే రాష్ట్రంలో గురుకులాల లో వరుసగా ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే అత్యున్నత న్యాయ స్థానమే మందలించే స్థితికి మన విద్యా వ్యవస్థ దిగజారి పోయిన స్థితిని ముఖ్యమంత్రి గారు గుర్తించాలని ఆయన అన్నారు. సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల 7500 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడిచిన చెల్లించకపోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పెనుమారంగా మారిందని వారు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సర్ల ను నియమించ లేని పరిస్థితి ఉందని,ఖాళీగా ఉన్న ప్రొఫెసర్,టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయడం వదిలేశారని విశ్వవిద్యాలయాలలో కనీసం సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గాలికి వదిలేసారు అని అన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో దేశంలో అందరికి సమానమైన,నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి యస్ యూ రాజీ లేని పోరాటాల నిర్వహిస్తుందని రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవిడి తో ముందుకు సాగడానికి ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో భవిష్యత్తు ఉద్యమ రూపకల్పనలు చేసి విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్,స్వాతి,జగదీష్,సతీష్, అస్మిత రూప,వినయ్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి.

జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి జి. భానుమతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,**

సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం విద్య,సామాజిక ఎదుగుదల మొదలైన అంశాల పట్ల అవగాహన కల్పించడానికి " జాతీయ బాలిక దినోత్సవం" ను జరుపుకోవడం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. శుక్రవారం కూలి లైన్ గవర్నమెంట్ హై స్కూల్ లో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి జి.భానుమతి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. బాలికల ప్రాథమిక హక్కులైన పౌష్టికాహారం, విద్య లాంటివి సరిగా అందేలా చూడాలని తెలిపారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగ రాణిస్తారని అన్నారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల, సమయ స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మానసిక బలంను సాధించడం వల్ల ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించే ఆత్మస్థైర్యము మనలో ఉంటుందన్నారు. దైనందిన జీవితంలో విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట సేపు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని తద్వారా శారీరకంగా మరియు మానసికంగ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. జీవితానికి తొలిమెట్టు మానసిక ఆరోగ్యమని ఇది బాగుంటేనే మనలో ఆత్మవిశ్వాసం వెన్నంటే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సి డబ్ల్యూ సి మెంబర్ మరియు న్యాయవాది ఎండి సాధిక్ పాషా,హెడ్ మాస్టర్ రవీందర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పైల్వాన్ గ్రామంలో గ్రామసభ రసబసగాముగిసింది.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పహిల్వాన్ పురం గ్రామసభ రసాభాసగా ముగిసింది.రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు దరఖాస్తులు తీసుకునేందుకు గ్రామసభలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

అయితే శుక్రవారం వలిగొండ మండలం పహిల్వాన్ పురం గ్రామసభకు వచ్చిన అధికారులను గ్రామస్థులు నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్లు భూస్వాములకు ఇచ్చారని మండిపడ్డారు.ప్రభుత్వ పథకాలు కాంగ్రెస్ పార్టీ వారికే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో గ్రామసభను ముగించుకుని అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ చీకటి కార్తిక్ పై ఆరోపణలు అర్ధరహితం.

- చీకటి కార్తిక్ మాదిగ సామాజిక వర్గం అని,జీర్ణించు కోలేని కొందరు వెనుక నుంచి చేస్తున్న కుట్ర.
- 16 వేల మెజార్టీతో గెలిచిన చీకటి కార్తిక్ ఎదుగుదలను, ఓర్వలేని, పక్కనే ఉన్న ఓ దళిత సామాజిక వర్గం చేస్తున్న నీచ రాజకీయం.
- చీకటి కార్తిక్ కు మాదిగ జే.ఏ.సి.అండగా ఉంటదని తెలియజేస్తున్నాము.
- మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ:- మోదుగు జోగారావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కూలి లైన్ లో మాదిగ జే.ఏ.సి.ముఖ్యనాయకుల అత్యవసర సమావేశం లో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రధాన అనుచరుడు చీకటి కార్తిక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా పోటీ చేసి, 16 వేల మెజార్టితో గెలిచిన విషయం తెలిసిందే. బి.ఆర్.యస్. పార్టీ నుంచి వచ్చిన వారికి పదవులు ఇస్తున్నారని ఒక్క చీకటి కార్తిక్ ను అనటం అర్ధరహితం అని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో ఉన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, సీతక్క ,మన డైనమిక్ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వీరందరిని కూడా మీరు ఈ విధంగా విమర్శిస్తున్నారా, ఇది అంతా చూస్తుంటే మీతో ఎవ్వరో చేపిస్తున్నారని మాకు అనుమానం వస్తుంది. ఎంతో కష్ట పడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వస్తే, మీ పిల్ల చేష్టలు వలన కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగే ప్రమాదం ఉన్నది. గాంధీభవన్ లో చీకటి కార్తిక్ విషయంలో గొడవ చేసిన వారి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీని కొరతవున్నాము. చీకటి కార్తిక్ ఒక మాదిగ సామాజిక వర్గం అనే,అతని ఎదుగుదలను ఓర్వ లేని, నిత్యం పక్కనే ఉండే దళిత సామాజిక వర్గంలోని కొందరు ఈ విధమైన చిల్లర రాజకీయాలు చేసి, కాంగ్రెస్ పార్టీకి నష్టం చేయవద్దు అని,వారు కూడా సమాజంలో అబాసూ పాలు కావద్దు అని తెలియజేస్తున్నాం.చీకటి కార్తిక్ కు మాదిగ జే.ఏ.సి.నిత్యం అండగా ఉంటదిని తెలియజేసినారు.ఈ సమావేశంలో మాదిగ జే.ఏ.సి. నాయకులు జే.రాజేష్, పి.కుమార్, యన్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ కార్యాలయం ప్రారంభోత్సవం..

- ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పోదెం వీరయ్య.
- కార్యక్రమంలో పాల్గొన్న సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.

# ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ నందు మొట్టమొదటి సారిగా సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తూ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రాత బాగ్చి, ఐ.పి.ఎస్.,




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 24 :** విశాఖ కమిషనరేట్ నందు కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూ పదోన్నతి పొందిన సిబ్బందిని సత్కరించి, పదోన్నతి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్ అందజేయు కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే ఈ రోజు నగర పోలీసు కమిషనరేట్ కు చెందిన 07 గురు సిబ్బందికి పదోన్నతులు అందించడం జరిగినది, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ళు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లుగా , ఒక జూనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్ గా , ముగ్గురు కానిస్టేబుళ్ళు హెడ్ కానిస్టేబుళ్ళుగా , ఒక మహిళా కానిస్టేబుల్ , మహిళా హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందడం జరిగిన సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక ప్రాధాన్యం ఎల్లప్పుడూ ఇచ్చే సిపి పోలీసు శాఖ నందు పదోన్నతి పొందిన సదరు సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో పాటుగా నగర పోలీసు సమావేశమందిరం (టెంపుల్ ఆఫ్ లెర్నింగ్) కు ఆహ్వానించి , నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను స్వయముగా అందజేశారు.

# వి ఎం ఆర్ డి ఎ బాలల థియేటర్ ఫుడ్ కోర్టు లో ఆకస్మిక తనిఖీలు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 24 :** సిరిపురం దరి వి ఎం ఆర్ డి ఎ కి చెందిన బాలల థియేటర్ లో ఉన్న ఫుడ్ కోర్టు ను వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, జాయింట్ కమిషనర్ కె రమేష్ లు ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఫుడ్ కోర్టు నిర్వహణ పై నగర ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో ఫుడ్ కోర్టు లో ఎలాంటి తినుబండారాలు లేకపోగా, ఒక ప్రైవేటు కార్యాలయం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఫుడ్ కోర్టు లో ఆహార పదార్థాలు, ఇతర తినుబండారాలు లేకపోవటం, కార్యాలయం నిర్వహణ నీ చూసి ఆశ్చర్యపోయారు. బాలల థియేటర్ కి వచ్చిన వారికి అవసరమైన ఆహార పదార్థాలు, ఉత్పత్తులు అందుబాటులో ఉంచాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దని హెచ్చరించారు. ప్రైవేట్ కార్యాలయం నీ వెంటనే తొలగించాలని ఆదేశించారు. వి ఎం ఆర్ డి ఎ నిర్దేశించిన విధంగా వ్యాపార కార్యకలాపాల నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఫుడ్ కోర్టు నిర్వాహకుడు కిరణ్ కుమార్ కి నోటీసులు జారీ చేశారు.

# ఐక్యత చాటుదాం.. ఇళ్ల స్థలాలను సాధిద్దాం..



- రేపు అంబేద్కర్ కి వినతి పత్రం ఇద్దాం
- ఈ కార్యక్రమానికి జర్నలిస్టులంతా విస్తృతంగా హాజరు కావాలి
- జర్నలిస్టుల సమావేశంలో నేతలు..

**సికె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన ఇళ్ల స్థలాల సాధన కోసం ముందడుగు వేయాలని సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని మూడు యూనియన్ల ఉమ్మడి సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఖమ్మం నగరంలో శుక్రవారం టిఎన్జీవో స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మూడు యునియన్లు, హౌజింగ్ సొసైటి సమావేశంలో ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇళ్ల స్థలాల సాధనలో భాగంగా ఒకవైపు లాబీయింగ్ ప్రక్రియను కొనసాగిస్తూనే మరొకవైపు జర్నలిస్టుల ఆవేదనను ప్రపంచానికి తెలియ చెప్పాలని అభిప్రాయపడింది. మూడు యూనియన్ల సమావేశంలో విస్తృతమైన అభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో జనవరి 26 న భారత గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని అంది పుచ్చుకుని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి వినతి పత్రం ఇవ్వాలని జాయింట్ యాక్షన్ కమిటీ తీర్మానించింది. ఇందులో భాగంగా ఇళ్ల స్థలాలు కోరుకునే ప్రతి జర్నలిస్టు సోదరుడు జనవరి 26 ఆదివారం ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోవాలని పిలుపునిచ్చింది. అంబేద్కర్ కి మన న్యాయమైన డిమాండ్ ని తెలియజెప్పి ఇళ్ల సాధనల కొరకు ప్రభుత్వాన్ని అధికారులను కదిలించి త్వరితగతిన మన సమస్యను పరిష్కరించే గొప్ప మనసును ఇవ్వాలని అంబేద్కర్ గారిని కోరబోతున్నాం అని సమావేశం పేర్కొంది. తదుపరి దశలవారీగా జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లి ఇంటి స్థలాన్ని సాధించుకుందామని తెలియజేసింది. జనవరి 26 ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం దగ్గరకు ప్రతి జర్నలిస్టు సోదరులు తన వంతుగా తరలిరావడంతో పాటు మిగతా వారందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున హాజరు కావలసిందిగా పిలుపునిచ్చింది.

టి యు డబ్ల్యు జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టి.యు.డబ్ల్యు.జే. (టి జే ఎఫ్) ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, టి యు డబ్ల్యు జే ఐ జే యు రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్ , నర్వనేని వెంకట్రావు , నలజాల వెంకట్రావు, ఫెడరేషన్ నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, హౌజింగ్ సొసైటి అధ్యక్షుడు కనకం సైదులు, సొసైటి ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, ట్రెజరర్ సాంబశివరావు, సీనియర్ జర్నలిస్టులు మైసా పాపారావు, ప్రశాంత్ రెడ్డి, శెట్టి రజినీ కాంత్, మనుకొండ రవి కిరణ్, పసునూరి మహేందర్, వంగూరి ఈశ్వరి, సత్యనారాయణ, కొరకొప్పుల రాంబాబు, మేడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశత్తు మత్స్యకారుడు...

మృతి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు జనవరి24 (సి కే న్యూస్)**వనపర్తి పట్టణం 6వ వార్డుకు చెందిన మత్స్యకారుడు వెంకటేష్ శుక్రవారం సమీపంలోని కుంటలోకి చేపల వేటకు వెళ్లి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా ఆసుపత్రి మార్చురీలో గల మృతుడు వెంకటేష్ మృతదేహం వద్ద నివాళు లర్పించారు.బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా యువకుడి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పరంగా అందాల్సిన సహకరణ అందిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ నాయకులు,కార్యకర్తలు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బాలికల దినోత్సవం అనంతసాగర్ అంగన్ వాడీ కేంద్రంలో



**జనవరి 24 (సీ కే న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా చేగుంట మండలంలోని అనంతసాగర్ అంగన్వాడి కేంద్రలో బాలికల దినోత్సవం నిర్వహించారు దేశ వ్యాప్తంగా బాలికా విద్యను ప్రోత్సహించడంతో పాటు లింగ వివక్షను రూపు మాపేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'బేటీ బచావో–బేటీ పడావో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో, అంగన్వాడి టీచర్, చంద్రకళ, ఆయమ్మ, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు

# నేటి బాలికలే రేపటి సమాజానికి మార్గదర్శకులు







ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి

**కల్లూరు , సి కే న్యూస్** నేటి బాలికలే రేపటి సమాజానికి మార్గదర్శకులు కావాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి, రమాదేవి అన్నారు. పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సూపర్వైజర్లు విజయలక్ష్మి, రమాదేవి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య ఆరోగ్యం మంచి అలవాట్లు, బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.జి ఎం ఎస్ కే లు నీలిమ, సారిక, లు బాలికల హక్కులు పోక్సో చట్టం గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం సయ్యద్ వల్లి, నానిక నాయక్ ,అంగన్ వాడి కార్యకర్తలు సుజాత, ప్రేమలత, కళావతి, సరళ, శోభ, గీత, యర్రమ్మ ,ఆశా కార్యకర్తలు శివరాణి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట ఎంపీడీవో ఆఫీస్ నందు ఐ టి సి బంగారు భవిష్యత్ కార్యక్రమం లోస్వచ్ఛ గ్రీన్ క్లాప్ మిత్రాలకు ఘన సత్కారం

**చిలకలూరిపేట: సి కే న్యూస్** ఐ టి సి బంగారు భవిష్యత్తు కార్యక్రమం లో భాగంగా సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలలో ది 24-01-2025 నాడు "ఆరోగ్య భీమా" మరియు "ఆర్థిక అక్షరాస్యత" అంశాల పై మండల స్థాయి అవగాహనా కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయం, చిలకలూరిపేట నందు ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధి గా కె శ్రీనివాసరావు యంపిడిఓ మరియు పి పూర్ణచంద్రరావు రావు ఇఓపిఆర్%డ%ఆర్ డి , విచ్చేసి ఆయుష్మాన్ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలలో ఉన్న పేదలకు ఆరోగ్య ప్రయోజనం కలుగుతుంది అని చెప్పడం జరిగింది

ఈ కార్యక్రమం లో యన్ సతీష్ , సిహెచ్ బొల్లయ్య సెర్ప్ సంస్థ వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి ముద్ర యోజన (పియంయంవై), ప్రధానమంత్రి సూరక్ష భీమా యోజన (పియంయస్ బివై), ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన (పియంజెజెవై), పథకాల ప్రయోజనాలను వివరించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ప్రయోజనం పొందడం తో పాటు ప్రతి ఒక్కరు పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలి అని చెప్పడమే కాక హాజరైన క్లాప్ మిత్రులను ధూశ్యాలవాలతో సత్కరించడం జరిగినది.

ఈ కార్యక్రమం లో మండలం లోని అందరు క్లాప్ మిత్రాలు, మరియు సెర్ప్ సంస్థ ప్రతినిధులు బొల్లయ్య, సతీష్, ఏసోబు మరియు మండల. రిసోర్స్ కో ఆర్డినేటర్ నేలం.యేసురాజు ఆయా గ్రామాల నుండి వచ్చిన క్లాప్ మిత్రాలు ఈ కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది.

# విశ్వంభర ఆగమనం ఎప్పుడు..?



'భోళా శంకర్' డిజాస్టర్ గా మారిన తర్వాత మెగాస్టార్ చిరంజీవి మొదలుపెట్టిన సినిమా "విశ్వంభర". బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో ఈ సోషియో ఫాంటసీ అడ్వెంచర్ మూవీ తెరకెక్కుతోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈపాటికే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. అయితే సంక్రాంతికి రిలీజ్ చెయ్యాలనుకున్న ఈ చిత్రాన్ని, రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' కోసం వాయిదా వేసుకున్నారు. మేకర్స్ ఇంకా తదుపరి విడుదల తేదీని ప్రకటించలేదు. 'విశ్వంభర' సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి చెయ్యాల్సి ఉంది. సినిమాని సమ్మర్ సీజన్ లో థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. కానీ దీనిపై టీమ్ సైడ్ నుండి ఇంకా ఎలాంటి అఫిషియల్ అప్‌డేట్ రాలేదు. మరోవైపు వేసవిలో మంచి డేట్స్ అన్నీ లాక్ అయిపోతున్నాయి. ఇప్పటికే పలు క్రేజీ పాన్ ఇండియా సినిమాలు, భారీ బడ్జెట్ చిత్రాలు కర్చీఫ్స్ వేశాయి. మార్చి మొదలుకొని మే నెలాఖరు వరకూ రిలీజ్ చార్ట్ ఫుల్ అయిపోయింది. ఉగాది, ఈద్ స్పెషల్ గా మార్చి నెలాఖరున అనేక చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. 'హరి హర వీర మల్లు', 'ది రాజా సాబ్', 'కుబేర', 'రాబిన్ హుడ్', 'మ్యాడ్ స్క్వేర్', 'ఘాటి', 'మిరాయ్', 'జాక్', 'కన్నప్ప', 'హిట్ 3', 'మాస్ జాతర' ,%ఎణ% 12 లాంటి సినిమాలు సమ్మర్ సీజన్ లో రిలీజ్ కాబోతున్నాయి. లూసిఫర్, థగ్ లైఫ్, రెట్రో, గుడ్ బ్యాడ్ అగ్లీ, ఇడ్లీ కడాయి వంటి మరికొన్ని డబ్బింగ్ సినిమాలు కూడా తెలుగులోకి రాబోతున్నాయి. వీటి మధ్యలో 'విశ్వంభర' ఎప్పుడు వస్తుందనేదే ఆసక్తికరంగా మారింది.'విశ్వంభర' సినిమా డిజిటల్ హక్కుల కోసం మేకర్స్ భారీ ధరలను కోట్ చేస్తున్నారట. ఇటీవల కాలంలో అమెజాన్ ప్రైమ్ వీడియో, నెట్‌ఫ్లిక్స్ వంటి ప్రముఖ ఓటీటీలు డిజిటల్ హక్కులను భారీ మొత్తాన్ని ఖర్చు చేయడానికి వెనకాడుతున్నాయి. ఇప్పుడు చిరంజీవి సినిమాకి కూడా నిర్మాతలు కోట్ చేసిన రేటు పెట్టడానికి సిద్ధంగా లేరని అంటున్నారు. సమ్మర్ లో ఇప్పటికే ఓటీటీ రిలీజ్ స్లాట్స్ బుక్ అయిపోవడంతో, విశ్వంభర సినిమాని సమ్మర్ లో రిలీజ్ చేయడం సాధ్యమేనా? అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. %ఖఎ% క్రియేషన్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో 'విశ్వంభర' చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సినిమా విడుదల వాయిదా పడటంతో అదనంగా వడ్డీల భారం పడుతుంది. సో నాన్-థియేట్రికల్ హక్కుల రూపంలోనే భారీ మొత్తాన్ని రికవరీ చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైతే డిజిటల్ డీల్స్ ఇంకా క్లోజ్ అవ్వలేదని తెలుస్తోంది. ఈరోజుల్లో ఓటీటీ స్లాట్ ను బట్టే థియేట్రికల్ రిలీజ్ డేట్స్ ను ఫిక్స్ చేసుకుంటున్నారు. మరి మెగాస్టార్ మూవీని ఏ డిజిటల్ ఫ్లాట్ ఫామ్ కొనుగోలు చేస్తుందో? మేకర్స్ సినిమాని థియేటర్లలో ఎప్పుడు విడుదల చేస్తారో? చూడాలి.'గేమ్ చేంజర్' డిజాస్టర్ గా మారడంతో మెగా ఫ్యాన్స్ ఇప్పుడు 'విశ్వంభర' సినిమాపైనే ఆశలు పెట్టుకున్నారు. భోళా శంకర్ ను మర్చిపోయేలా చేస్తుందని భావిస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి సరసన త్రిష కృష్ణన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఆషికా రంగనాథ్, సురభి, ఇషా చావ్లా, కునాల్ కపూర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఈ మూవీ ఫస్ట్ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. కానీ టీజర్‌కి మాత్రం ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన లభించింది. రాబోయే రోజుల్లో బజ్ క్రియేట్ చెయ్యడానికి ఎలాంటి కంటెంట్ వదులుతారో చూడాలి.



శ్రీలీల అద్భుతమైన పోజులు



చీరలో కృతి శెట్టి యొక్క అందమైన క్లిక్‌లు

# పాన్ ఇండియా సక్సెస్ తర్వాత డైరెక్టర్ గిజిబిజి!



హనుమాన్ - తో ప్రశాంత్ వర్మ తొలి పాన్ ఇండియా సక్సెస్ అందుకున్న సంగతి తెలిసిందే. దీంతో ప్రశాంత్ వర్మ యూనివర్స్ ని కూడా ప్రకటించాడు. తన యూనిర్స్ నుంచి వివిధ సినిమాలు రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేసాడు. దీనిలో భాగంగానే రిషబ్ శెట్టితో-జై హనుమాన్ - ప్రారంభించారు. కానీ ఈ సినిమా ఇంకా సెట్స్ కి వెళ్లలేదు. రిషబ్ శెట్టి -కాంతార- ప్రీక్వెల్ షూటింగ్ ముగించి వచ్చే వరకూ సెట్స్ కి వెళ్లదు. ఇంకా -మహాకాళీ- చిత్రాన్ని మరో డైరెక్టర్ తో చేయిస్తున్నాడు.అలాగే -అధీరా- బేడియా-2- చిత్రాలకు కూడా తానే దర్శకత్వం వహిస్తున్నాడు. సరిగ్గా ఇదే సమయంలో నటసింహ బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞతో ఎంట్రీ బాధ్యతలు తనకిచ్చినట్లు ప్రకటించాడు. అయితే ఈ ప్రాజెక్ట్ ప్రశాంత్ వర్మ నుంచి చేజారిపోతుందనే ప్రచారం మరోవైపు జరుగుతుంది. ఇంతలో కాచీగూడలో తన సినిమా ఆఫీస్ పనుల్లో బిజీ అయినట్లు తేలింది. అక్కడ హాలీవుడ్ రేంజ్ లో ఆఫీస్ నిర్మించే పనిలో బిజీగా ఉన్నాడు.అయితే అప్పుడలా సినిమాలు ప్రకటించి..ఇప్పుడిలా ఆఫీస్ పనుల్లో నిమగ్నమవ్వడంతో? అసలు ప్రశాంత్ వర్మ ఏం చేస్తున్నాడో? అర్థం కాని పరిస్థితి తలెత్తింది. చేతిలో అన్ని సినిమాలు పెట్టుకుని ఇంత బిజీలో ఆఫీస్ నిర్మాణం అనేది ఎన్నో రకాల సందేహాలకు తావిస్తోంది. హనుమాన్ రిలీజ్ అయి ఏడాది అయింది. ఇంతరకూ మరో సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకురాలేదు. ప్రకటించిన ప్రాజెక్ట్ లు ఎంత వరకూ వచ్చాయో తెలియదు. ఇటీవలే ప్రశాంత్ వర్మ స్టోరీ అందించిన - దేవకీ నందన వాసుదేవ - కూడా ఫ్లాప్ అయింది. తొలి అరగంటలోనే ఈ సినిమా కథాగమనం అర్ధమైపోయింది. ఏదో సినిమా అలా వెళ్తు ంది తప్ప ఎక్కడా ఎగ్జైట్ మెంట్ తీసుకురాదు. అయితే ఈ వైఫల్యం ప్రశాంత్ వర్మని డైలమాలో పడేసిందా? అన్నది కొందరి సందేహం. తాను రాసిన తాజా కథలకు మళ్లీ ఏవైనా రిపేర్లు చేస్తున్నాడా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది.